
# విచ్చుకున్న మబ్బులు

బి. అన్నపూర్ణ



"మర్యాదగా బయటకు నడవండి" విసురుగా అంది నందినీదేవి.

"స్త్రీకి సిగ్గే అందం కాదు, దేవీ కోపం కూడా వెలలేని ఆభరణమే." అనునయించ బోయాడు మధుసూదన.

పౌరుషం లేని మగతనం కూడా పురుషత్వమే"

'నందినీ' దెబ్బ తిన్నట్లుగా చూశాడు మధుసూదన.

"ఏం విన్పించలేదా? మరొకసారి వివరించాలా?" అహంకారంగా వెనక్కి తిరిగింది.

అస్ఖలిత బ్రహ్మచారిని సహితం మరులు గొల్పించే నందినీదేవి సౌందర్యం మధుసూదనాన్ని కొన్ని క్షణాలు చైతన్య రహితుణ్ణి చేసింది. పెదవి కదిపి మాట్లాడ బోయిన వాడల్లా అలాగే వుండి పోయాడు.

"ఏయ్ మిష్టర్ మీకే చెప్పేది పదేపదే చెప్పించుకోవటం పరువు గలవారి లక్షణం కాదు" నందినీదేవి హెచ్చరిక మధుసూదనం లోని అభిమానాన్ని మేల్కొల్పింది. రెండడుగుల్లో ద్వారం చేరుకున్నాడు తలుపులు మూసు కుందామని అతని వెనకనే వచ్చిన నందిని హఠాత్తుగా ఆగి పోయింది. అతనికి అతి చేరువగ గడప దాటుతున్న మధుసూదనం శిరసు మాత్రం వెనక్కి తిప్పి అన్నాడు:" నువ్వు విద్యావతి వే: చదువుతోపాటు సంస్కారం కూడా నీ సరాల్లో జీర్ణించుకున్నావనుకున్నాను. జీవితంలో పవిత్రాది పవిత్రమైనది, వివాహం తర్వాత మరపురాని మధురమైన ప్రథమ దినం. ఈ దినం జరిగే సంఘటనలే మన జీవితగ్రంథంలో భవిష్యత్తును సువర్ణాక్షరాల్తో లిఖిస్తాయి ప్రస్తుత పరిస్థితి ప్రభావం వల్ల మనస్పర్థలేర్పడటం తర్వాత మరే విధివశాన్ని "ఒకనాడైనా ఈ గాయం మాత్రం మన హృదయ బలహీనతల్ని గుర్తింప జేస్తుంది. సిగ్గిల జేస్తుంది.

మరొక ముఖ్య సంగతి. ఈ బంధం ఎడబాటు మన ఇద్దరికే కాదు మన పరువు ప్రతిష్టలు మనిద్దరికీ పరిమితంకాదు. ఇరు కుటుంబాల గౌరవం మనిద్దరిపై ఆధారపడుంది. కనీసం ఆ విషయమైనా నువ్వు గుర్తిస్తావనుకున్నాను. కానీ; గొప్పింటి బిడ్డనన్న అహం, సౌందర్యవతి నన్న గర్వం, విద్యావతి నన్న విపరీత విశ్వాసం. ధనవంతురాలి నన్న ధైర్యం నిన్ను మనిషిగా గుర్తించనివ్వటం లేదు. మనకోసం మనం బ్రతకటం కాదు. ఇతరులు కూడా మనకోసం బ్రతుకుతున్నారన్న వివేకముండీ మన సౌఖ్యం మంటగలిపినా ఈ రాత్రి ఎలాగో గడపనిచ్చేదానివి. పేదతనానికి బేలపడి, అందానికి బందీనై నీకు తలవంచినా ఆత్మాభిమానం, మానవత్వం మంట కల్పుకోలేదు. జీవితంలో ఏదోనాడు తగినశిక్ష అనుభవించక తప్పదు. వస్తాను...మాట పూర్తికాకమునుపే మేడమెట్లు దిగేశాడు.

నందినీదేవి విసుదుగా శ్వాస వదిలింది. హా! ఎంత దురుసుతనం, గొప్పింటిబిడ్డనన్న అహం, సౌందర్యవతినన్న గర్వం, విద్యావతినన్న విపరీత విశ్వాసం, ధనవంతురాలినన్న ధైర్యం మనిషి గుర్తించ నివ్వటం లేదట. గుర్తింపువుంటే తన లాంటి అనామకుని చేపట్టి వుండేది కాదు. తల్లో కూడా: ఆత్మాభిమానం, మానవత్వం మంటకల్పుకోకపోతే ఒక్క ఆశవాని ఔన్నత్యానికి తలవంచే వాదేనా!

కోపంగా వెనక్కి తిరిగిన నందినీదేవికి మంచానికి చుట్టిన అరవిచ్చిన మల్లెలు. తల్లోని సన్నజాజులూ తమ ఉనికిని గుర్తింపజేశాయి, తమ సౌకుమార్యం, సౌగంధ్యంద్వారా! కసిగా పూలన్నీ పెరికివేసింది. విసురుగా మూలలకు విసిరేసింది. అంతవరకూ సౌఖ్యదేవతలం మేమేనని గర్వపడిన పూబాలలు నందిని చేతుల్లో కమిలి చిన్నబోయాయి ప్రతిరేకులో మధుసూదనం వదనం అస్పష్టంగా కన్పింప సాగింది. మంచి అవమానం జరిగింది. అతనికోరికద్వారా అలంకరింపబడిన మీకు. అతనికి ఒకే రీతి పట్టింది. కసిగా నవ్వుకుంది. పరుపు దిండు తెచ్చుకు, బాల్కనీలో వేసుకుని మెల్లగా నడుం వాల్చింది

చకచకా మెట్లు దిగివస్తున్న మధుసూదనాన్ని చూచి విస్తుపోయాడు మామగారైన రాజశేఖరం. అల్లుణ్ణెలా పలకరించాలో, కారణమేమిటో ఎలా అడగాలో అయనకు తోచలేదు. శిలా ప్రతిమలా నిల్చిన ఆయన్ను మధుసూదనమే పలుకరించాడు. "ఇంకెవరూ నిద్రపోలేదా?"

"లేదు బాబూ, నువ్వేమిటిలా వస్తున్నావు?" ఎలాగో అడగ్గలిగాడు.

మధుసూదనం మాట్లాడలేదు. కొన్ని క్షణాలు మౌనంగా నిలబడి తిరిగి పైకి వెళ్ళాడు. మామగారికి వింత చర్యకు సరైనకారణం బోధపడక

చేరటం ఇద్దరకూ వింతగొల్పింది.

"నందినీదేవీ!" విసురుగా పోబోయిన నందిన్ని మధుసూదనం పలుకరింపు, సోదరుని జన్మవార్త తెల్పాలన్న తలంపు నిల్పేశాయి.

"బాగున్నారా?" వినీ విన్పించనట్లుగా అడిగింది.

మధుసూదనానికి ఆశ్చర్యం వేసింది. అన్యోపదేశంగా అడిగిన ప్రశ్నకు అంత సౌమ్యంగా పలకరింపు వస్తుందనుకోలేదు.

"అత్తగారు, మామయ్య బాగున్నారా?" ఎదురు ప్రశ్నించాడు.

"అమ్మకు బాబు పుట్టాడు." తాను చెప్పినవార్త దుర్నిభావం అతని వదనంలో ఎలా ప్రస్ఫుటించేది వీక్షించాలన్న ఆసక్తితో ముఖం పైకెత్తి అతనికేసి చూచింది.

"హార్టీ కంగ్రాచ్యులేషన్స్ నందినీదేవీ!" అన్నాడు మనస్ఫూర్తిగా.

నందినీదేవి విస్తుపోయింది.

తిరిగి అతనే అడిగాడు. "బాబు క్షేమంగా వున్నాడా."

"ఏం, అసూయగా వుందా?" చక్కగా అడిగాననుకుంది.

"నందినీదేవీ!" దెబ్బతిన్నట్లుగా చూశాడు.

కరకుగా నవ్వింది. నందిని. "ఎందుకలా కంగారుపడ్తారు! పుట్టినబిడ్డ క్షేమంగా వుండడా?"

అమితంగా బాధపడ్డాడు మధుసూదన. అనవసరావేశం తెచ్చుకోకండి, నందినీదేవీ! ఒకరి వంశనాశనాన్ని కోరేంతటి దౌర్భాగ్యుణ్ణి కాదు"

"అందబోయేసంపద చేజారిపోతుందన్న దిగులేమోనని." ఓరకంట పరీక్షించింది. ఈవాక్యం ఎలా పనిచేసిందోనని.

"అన్యాయంగా ఒకరిసంపద కోరేంతటి హీనుణ్ణి కాదు ఏనాడు ఎవరికి అపకారంచేశానో ఈనాడిలా జీవచ్ఛవంలా జీవిస్తున్నాను. ఇంతకన్నా హైన్యం వద్దు, నందినీదేవీ!"

కొంతసేపు మౌనంగా గడిచింది.

తిరిగి మధుసూదన అడిగాడు. "ఒక్కదానివే వచ్చారా?"

"ఏం? మరొక మగవాణ్ణి పట్టాననుకున్నారా?"

"నందినీదేవీ!" స్వాధమైనంతవరకూ కోపాన్ని అణచుకుంటూ అన్నాడు "నన్నవమానించటం కన్నా మీ మర్యాద మంటకలుస్తోందని గుర్తించండి. నందినీదేవీ! ఇది సినిమాథియేటర్! మనిద్దరం వంటరిగాలేము." పరిసరాల్ని గుర్తుచేశాడు మధుసూదన.

"నేనేం కానిపని చెయ్యటంలేదు." బింకంగా అంది.

మధుసూదన మరి మాట్లాడలేక పోయాడు, వెంటనే సీటు మార్చేశాడు. తిరిగి షోబిగినైంది. నందినీదేవి మూర్ఖత్వానికి లోలోన అమితంగా వ్యధ చెందాడు. మధుసూదన. మధ్యలో లేచిపోదామనుకున్నాడుగాని ఎందుకో కదల్లేకపోయాడు.

సినిమా పూర్తయి ఎక్కడివారక్కడ పోతున్నారు లైట్లు వెల్గంగానే కళ్ళెత్తిన మధుసూదనానికి నందినీదేవి ప్రక్కసీటులో మరెవరో పురుషపుంగవుడు దర్శనమిచ్చాడు. ఇందాకా నువ్వడిగిన



ప్రశ్నకు ఇది నా సమాధానం. ఏం చేస్తావన్నట్లుగా చూస్తోంది, నందిని. భారంగా నిట్టూర్చాడు.

అనుకోకుండా గేటుదగ్గర ఇద్దరూ కలుసుకొన్నారు.

మధుసూదన ప్రక్కకు తప్పుకునేంతలో నందినితో పరిచయమున్నావిడ పలుకరించింది. "మీ ప్రక్కనున్నాయన్ని ఎక్కడో చూసినట్లుంది. నందినీదేవీ!"

"అవును మా ఇంట్లో గుమాస్తా చేసేవారు." మధుకి విన్పించదేమోనని బిగ్గరగా చెప్పింది.

ఆమెమాట పూర్తికాబోయేలోపలే తప్పుకున్నాడు మధుసూదన. అయినా నందిని మాటలు వినిపించక పోలేదు. కసిగా నవ్వుకుంది. తిక్క కుదిరింది. అస్థిపోయింది, అవమానం జరిగింది. ఇంతకన్నా ఏంకావాలి, అభిమానమున్న పురుషుడికింకేం కావాలి?.

తనలోతానే పదేపదే నవ్వుకుంటూ వస్తున్న నందినీదేవి తండ్రి వాలకం చూచి, ఆశ్చర్యంగా నిలబడిపోయింది గడపలోనే ఏమైంది? ఎందుకలా వున్నారు? ఎన్నడూ ఇంత కోపంగా చూడలేదు. తన బుద్ధి తెల్పిన తర్వాత ఒకవిధంగా తనకు జడిసి వుంటారన్నది నమ్మలేని సత్యం మరి?

"ఎక్కణ్ణుంచి రావటం?" గర్జించాడు రాజశేఖరం.

విస్తుపోయింది, నందినీదేవి. తన్ని కాదేమోనని చుట్టూ కలియజూచింది.

"నిన్నే అడిగేది!" తిరిగి కంఠస్వరం తీవ్రంగా విన్పించింది.

"నాన్నా!" మరింత ఆశ్చర్యపడింది

"అవును నాన్ననే అడుగుతున్నాను, ఎక్కణ్ణుంచి రావటం!"

ఎప్పుడూ ధైర్యంగా తండ్రిని ప్రశ్నించే నందినీ దేవి ఈ రోజు తండ్రిముందు నోరు కదపలేకపోయింది.

"మాట్లాడవేం?" మరొక కేక.

"సినిమానుంచి" మెల్లగా చెప్పింది.

"ఎవర్నడిగి వెళ్ళావు?"

పది మాటల తర్వాత కొంత ధైర్యం వచ్చింది, నందినీ దేవికి "అదేమిటి, నాన్నా అలా అడుగుతారు? ఎప్పుడూ మిమ్మల్నడిగే వెళ్తున్నానా?"

"లేదు. ఆ అలుపే ఇంతవరకూ దారి తీసింది."

"ఇప్పుడేమైంది?" అర్థంకానట్లు ప్రశ్నించింది.

"ఏమైందో ఒక్కసారి బయటకువెళ్ళి విను తెలుస్తుంది.

నందినీదేవి మాట్లాడలేకపోయింది. శిరసు క్రిందికి వంగిపోయింది.

"ఇకనుంచి బయటకు నడు తెలుస్తుంది. ప్రతి వారూ నీ గురించి అడగటమే! అలివిమాలిన కూతుర్ని పెట్టుకుని తరతరాలుగా వస్తున్న వంశ గౌరవాన్ని మంట కల్పుకున్నాను."

'ఇప్పుడు నన్నేం చెయ్యమంటారు నాన్నా?" ఎలాగో అడగ్గలిగింది.

"గంగలో కలవమంటాను." విసురుగా అక్కణ్ణుంచి వెళ్ళిపోయాడు రాజశేఖరం.

నందినీదేవి శిలాప్రతిమైంది. కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి.

తనవల్ల అందరకూ అవమానమే! వయసువచ్చి వ్యక్తిత్వమేర్పడిన కుమార్తె ప్రమేయం లేకుండానే వివాహం నిశ్చయించటం తను పొరపాటుకాదు. ఆమె సౌఖ్యం మంటకల్పటం తన తప్పుకాదు. అన్ని సౌఖ్యాలూవుండీ అనుభవించే అర్హతను చెరపటం తన నేరంకాదు. అందరకూ తనవల్ల అపకారమే! భగవాన్ ఎందుకీ బ్రతుకు?

రాత్రంతా పిచ్చి ఆలోచనల్తో కలతబారిన మనసు తెల్లవారుఝామున విశ్రాంతిని పొందబోతుండగా పనిమనిషివచ్చి లేపింది. "అయ్యగారికి గుండెనొప్పి వచ్చిందమ్మా! విపరీతంగా ఆయాసపడుతున్నారు."

"ఆఁ!" కంగారుగా క్రిందికి పరుగెత్తింది.

"ఎలా వుంది నాన్నా!" భీతిగా ప్రశ్నించిన కుమార్తె ప్రశ్నకు సమాధానమివ్వకుండా ముఖం ప్రక్కకు త్రిప్పుకున్నాడు. రాజశేఖరం నందినీ దేవి మనసు భగ్గుమంది. వెంటనే తిరిగి వెళ్ళిపోదామనుకుంది గానీ ఆయన పడే బాధను చూస్తుంటె మనసు మార్చుకోలేకపోయింది.

రాజశేఖరం బాధ అంతకంతకూ అధికమైంది. డాక్టర్లు ఎంత ప్రయత్నించినా సాధ్యం కావటం లేదు. పద్మావతీ దేవికి ఫోన్ చేశారు. ఆమె వచ్చే సరికి అపస్మృతిలో వున్న రాజశేఖరం కొడుకుని కడసారిగా చూసి సంతృప్తిగా కన్ను మూశాడు.

"అమ్మా!" తల్లిని కౌగలించుకొని బావురుమంది నందిని.

"దగ్గరుండి, ఇంత ముంచుకొచ్చేంత వరకూ ఏం చేశావు" తల్లి విసురుగా మాటుతుంటే తెల్లబోయింది నందిని.

మధు సూదన ఎలా వచ్చాడో ఎవరకూ తెలియదు. బావ మరది పని వాడగుటచే అతని ద్వారా జరుగవలసిన కార్యక్రమమంతా తానే స్వయంగా ముగించాడు.

నందినీ దేవి క్రోధం అధికమైంది. తన్నెవరు రమ్మన్నారు? ఎందుకు రావల్సి వచ్చింది? ఆత్మ గౌరవం కాని ఈ వ్యక్తితోనా తాను సంసారం చెయ్యలేదని నిందించేది. వీరు మూర్ఖులా? లేక విజ్ఞానులా? ఆ పన్నెండు రోజులూ సాధ్యమైనంత వరకూ మధు సూదనానికి కంట పడకుండా జాగ్రత్త పడింది నందిని. కానీ బంధువర్గ విసుర్లు మాత్రం ఆమె కర్ణపుటాల్ని దాటిపోలేదు. రాజశేఖరం అకాల మరణాని కన్నా నందినీ దేవి కాపురం విషయమే అందరికీ విశేషమై పోయింది.

పద్మావతీదేవి పరిస్థితి వర్ణించ నలవికానిది. భర్తమరణం ఒకవైపు, కుమార్తె గురించి లోకుల అపవాదులు. ఆమెను గట్టిగా మందలించలేని అసహాయస్థితి ఆయన పిల్లు ఎలా వ్రాశారో! ఇద్దరకూ చెరిసగం వ్రాసుంటారు. అలాగైతేనవ్వాలేదు. పాపం మధుసూదన ఎంత బుద్ధిమంతుడు. నిజంగా పుత్రులు లేకపోయినా ఆలోటునుతీర్చే సహృదయుడు. పెళ్ళినాటిరాత్రే భార్యచే అవమానంపొంది, ఇంటినుంచి వెళ్ళిపోయినవ్యక్తి, ఎవరి ఆహ్వానం లేకుండానే మామగారి మరణానికి తనంత తానుగా వచ్చేసి, జ్యేష్ఠపుత్రునిలా అనుకోవటం ఎంత గొప్పవిషయం.

మధుసూదన వచ్చినప్పటినుంచీ నందిని ఉనికి అసలు సహించలేక పోతోంది. పద్మావతీదేవి. తండ్రి తన్ని నిందిస్తూ మరణించటం, తల్లి తనతో మౌనవైషమ్యం నందినీదేవిని మతిచెడిపోతోంది.

పన్నెండవరోజు రాత్రి కార్యక్రమమంతా ముగిసిన తర్వాత బంధువర్గమంతా ముందుహాల్లో సమావేశమయ్యారు. అంతవరకూ అన్నివిషయాలూ స్వయంగా చూచుకున్న మధుసూదనం ఏమయ్యాడో ఎవరకూ అంతుబట్టలేదు. ఎలావచ్చాడో అలాగే వెళ్ళిపోయాడు. ప్లీడరు సీలువేసిన విల్లువిప్పదీసి చదువసాగాడు.

ప్రథమంలో పుత్రులులేకపోవటం నందినీదేవి ఒక్కతె కావటంతో నాకీవిల్లువ్రాసే అవసరం లేదనుకున్నాను. కానీ, తర్వాత కుమారునిపుట్టుక నాలోఆలోచన్ని మరోమార్గంలో పయనింపజేసింది. ఆతర్వాత కాపురంలేని నందినీదేవికన్నా వంశాన్ని ఉద్ధరించే పుత్రునికే నా సర్వదాన్నిని ఇవ్వ నిశ్చయించాను. ఆమె కంగీకారమైతే తిండి, బట్టకు లోటురాదు. ఈ ఆస్తంతా నాస్వార్జిత మగుటచే ఇందులెవరూ నభ్యంతర పెట్టే అధికారం లేదు. ఇది నా...అంటూ పూర్తిచేశాడు.

ఎక్కడివారక్కడ స్తంభించిపోయారు పద్మావతీదేవి నందిన్ని దగ్గరకుని తీసుకు బావురుమంది. "వైషమ్యమున్నా కన్నతండ్రి ఇంత న్యాయం చేస్తారని కల్లోకూడా ఊహించలేదమ్మా"

నమ్మించి మోసంచేశాడని అందరూ తలోకవిధంగా నిందించారు, రాజశేఖరాన్ని. నందినికీ శిక్షజరుగవలసిందేనని అభిప్రాయపడ్డారు. కొందరు అందరిలోకి ఒక్కనందినిదేవి మాత్రమే నిశ్చింతగా వుంది. అందరూ వెళ్ళేంతవరకు ఎలాగో కూర్చుని మెల్లగా పైకివెళ్ళింది, నందిని. ఆమెకు అంగీకారమైతే తిండి బట్టకు లోటురాదు.' పాపం ఎంత దయ. పరాయివాళ్ళకేకాదు కన్నతండ్రికూడా ఆడపిల్లంటే ఒకవిధమైన తేలికభావమే. తనకు వాటా అవసరంలేదని ఆనాడే చెప్పింది. కానీ, మాటమాత్రంగానైనా తన గౌరవాన్ని నిల్పుకోలేకపోయారు.

ఇంతకు మునుపు పుత్ర సంతానం లేకపోవటం వల్ల గత్యంతరంలేక తన్నభిమానించారుగాని మనస్ఫూర్తిగా కాదు. అంటే తన ఉనికి భరింపరానిది. తిండి, బట్టకు లోటురాదు ధర్మంగా తామివ్వకపోతే తనకు లోటా? స్వయంగా సంపాదించలేదా? ఎప్పటికీ తాను ఒకరి ధర్మంకోసం ఎదురు చూడలేదు. వెళ్ళిపోవాలి. ఎక్కడికైనాసరే, ఈ ఇంట్లో తానొక క్షణమైనా వుండలేదు. ఎక్కడికి వెళ్ళాలి? ఎవరున్నారు. ఒక్క మధుసూదన తప్ప.

ప్చ్ మధుసూదన. అతని మూలాన్నే తనకీగతి పట్టింది. జీవితంలో మరతని ముఖం చూడకూడదు. మరి ఎక్కడికు వెళ్ళాలి· ఎక్కడికైనాసరే: త్వరత్వరగా చేతికందిన రెండుమూడు చీరలు బ్యాగ్‌లో పెట్టుకుంది. తనకు స్థానంలేనిచోట తానుండలేదు. బాగ్ చేత బట్టుకుని గది బయటకు వచ్చింది. అందరూ ఎక్కడివారక్కడ నిద్రపోతున్నారు. సంవత్సరం క్రితం ఇదేరోజు ఇదే వేళ తన తిరస్కారణతో ఇల్లువిడిచి వెళ్ళాడు, మధుసూదన. తిరిగి ఈరోజు తాను తండ్రి అజ్ఞాత కోర్కెగా వెళ్ళిపోతోంది. ఒక్కసారి తమ్ముణ్ణీ, తల్లిని చూచి పోదామనిపించినా ఆ కోర్కెను వెంటనే అణచిపెట్టింది. కన్నతల్లి కడుపుతీపి. ఏవిధంగానైనా తన్నడగించవచ్చు. అతి బలవంతంగా కోర్కనణచి వచ్చేసింది.

గేటు దాటుతున్న నందినీదేవికి గమ్యం తోచలేదు ఎక్కడికిపోవాలి? జీవితం ఎలాగడపాలి? ఆలోచన పూర్తికాకమునుపే ఖాళీటాక్సీ అటుగా రావటంతో చటుక్కున ఆలోచనలాపి, ఎక్కి కూర్చుంది.

"ఎటు పోనిమ్మంటారమ్మా?" టాక్సీడ్రైవర్ అడుగుతుంటె నందినీ కేంచెప్పాలో తోచలేదు.

"చెప్పండమ్మా!" మరొకసారి త్వర పెట్టాడు.

నోటికివచ్చిన పేరుచెప్పింది. తర్వాత అనుకుంది ఎవరువున్నారు? వున్నది మిత్రురాలు జయలక్ష్మి. అసెంబ్లీలో ట్రాన్స్‌లేటర్ చేస్తోంది. దాని సహాయంతో ఏదైనా ఉద్యోగం సంపాదించవచ్చు. వంటరిదికనుక ప్రత్యేకంగా ఇల్లు దొరికేంతవరకు దానిఇంటో ఉండవచ్చు. నందినీదేవికి కొండంత శక్తి వచ్చింది

అర్ధరాత్రి వంటరిగా చేతిలో సంచితోవచ్చిన నందిన్నిచూచి విస్తుపోయింది, జయ.

"ఏమిటిది,/ నందూ ఏమైంది? ఎందుకిలా వచ్చావు "

"నెలవులు తప్పిన ఫలితం జయా!

"అంటే!" అర్థంకాలేదు.

"నాన్నపోయారు, తెల్సా?"

"అందుకని ఇలా వచ్చేశావా?" మందలింపుగా అడిగింది.

"నేను రాలేదు, జయా! వచ్చేట్లుగా చేశారు?"

"ఏమిటది నందినీ! నాకేమిటో వింతగా వుంది.

బాధగా నవ్వింది. నందినీదేవి... చదరంగంలో పావులు ఎప్పుడూ ఒకే గడిలో శాశ్వతంగా నిలవ్వు. బంటురాజ గడిలో నిలవచ్చు. అంటూ జరిగినదంతా చెప్పింది.

అంత త్వరలో బయటకు రావటం సమంజసమనిపించకపోయినా ఒకవిధంగా అభిమానంగల

[మిగతా 56 వ పేజీలో]

# విచ్చుకున్న మబ్బులు

[16 వ పేజీ తరువాయి]

వారికది తగినదే గానీ, నందిని తన ఇంటికి వచ్చే తన్నా మధుసూదన దగ్గరకు వెళ్ళుంటే తానెంతో సంతోషించేది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఆ సలహా వినగల ఓర్పుకూడా లేదు ఆమెలో.

కఠిన ప్రయత్నం. తన పలుకుబడితో త్వరలోనే అప్పర్ డివిజన్ క్లర్క్‌గా ఉద్యోగాన్ని సంపాదించి పెట్టింది. జయలక్ష్మి డాయినయి తన సీట్లో కూర్చున్న నందినీదేవి భారంగా నిట్టూర్చింది. అనేక మందికి జీతాలిచ్చి పోషించిన కుటుంబంలో జన్మించి, స్వయం పోషణార్థం నూటయాభై రూపాయల కోసం రెక్కలమ్ముకోవల్సి వచ్చింది.

రెండు రోజుల్లో నందినీదేవికి సరిపడ రెండు గదుల్తో తన ఇంటికి చేరువగా మంచి పోర్షనొకటి కుదిర్చి పెట్టింది. జయలక్ష్మి ఇల్లంతా సర్దుకువచ్చి ముందు గదిలో కూర్చున్న నందినికి పెళ్ళినాడు మధుసూదన అన్న మాటలు గుర్తుకు వచ్చాయి. గొప్పింటి బిడ్డనన్న అహం. సౌందర్యవతి నన్న గర్వం, విద్యావతి నన్న విపరీత విశ్వాసం. ధనవంతురాలి నన్న ధైర్యం, 'ప్చ్! అయిపోయింది మధుసూదన ఎత్తిపొడుపు అంతా పూర్తయింది. ప్రస్తుతం గొప్పింటి బిడ్డను కాను. ధనవంతురాలి నన్న ధైర్యంకాదు. కాని...కాని...విద్యావతినన్న విపరీత విశ్వాసమే నన్నిలా నిల్వ గల్గింది. చెదరి పోతున్న మనసుని కుదుట పర్చుకుంది.

నెల రోజులైనా గడువలేదు. యాంత్రిక జీవితానికలవాటుపడ్తున్న నందినీదేవికి మరొక దెబ్బ తగిలింది. అందరితోపాటు ఆఫీసులో అడుగుపెట్టిన నందిని ఆఫీస్ రూములో సంతకానికివెళ్తూ గడపలో హఠాత్తుగా ఆగిపోయింది.

"మన మహారాణి ఇంకా రాలేదు కాబోలు."

"మనకందరకూ కాదు భాయీ ఆమెకొక్కదానికే."

"కాదు, కాదు ప్రస్తుతం మహారాణీకాస్త మహపేదదైంది."

"వంటరిగానేనా?"

"కాక జంటెవరనుకున్నావు?"

"అదే...అదే...పేరు గుర్తుకు రావటంలేదు."

నందినీదేవి తలతిరిగిపోయింది. వద్దనుకుంటూనే ఆసక్తిగా వినసాగింది.

"గుర్తొచ్చిందిగురూ మధుసూదన."

ఎవరో వెకిలిగా బిగ్గరగా నవ్వుతున్నారు. "మధుసూదన మధురంగాలేడు గురూ!

"పరమ చేదు. అసహ్యం."

"అయితే వంటరితనం బాగుందా?"

"పాపం. చదువుకున్నందుకు మంచి ఉపయోగం కుదిరింది."

"అవునవును అన్ని విధాలా ఉపయోగమే!"

"ఎన్ని విధాలా బ్రదర్!" ఎవరో హేళనగా అడుగుతున్నారు.

"ఒకటి ఆస్తిలేక పోయినా అంతస్తు కాపాడు కోవటానికి.

"ఆస్తిలేదా!" అమాయక ప్రశ్న.

"మధ్యలో అడ్డు తగలకు గురూ."

"ఫర్వాలేదు పాయింట్స్ గుర్తుంటాయి"

"అయితే విను కారణాంతరముల పుత్ర జననంబుచే అమ్మాయి గారి ఆస్తి హక్కు కాన్సిలైంది"

"తత్కారణంబుచే ఉద్యోగాన్వేషణ"

"బాగుంది అయినా అదృష్టముండాలి" గాఢమైన నిట్టూర్పు.

"ఎందుకే" అందరూ ఒక్కసారే అడుగుతున్నారు.

ఆ పెద్ద మనిషి గర్వంగా అంటున్నాడు "అందరూ ఒక్కసారి మూగితే మాట్లాడలేను" హీరోపోజ్ ఎక్కడి వారక్కడ సర్దుకున్నట్లు శబ్దం వినిపించిన తర్వాత అతనంటున్నాడు "అందమైన పుష్పం భ్రమర స్పర్శ లేకపోతే నిరుపయోగంగా వాడిపోవాల్సిందే కదా!"

"అంటే...అంటే...ఒకడు సందేహ పడ్తుంటే మరొక రందు కుంటున్నారు" అంటే ఆ సౌందర్యం (నందినీ దేవికి) అడవి కాచిన వెన్నెలన్న మాట.

"అవును. మధుసూదన లేడుగా!"

"అయితే నువ్వు ప్రయత్నిస్తావా?"

"ఫలితం దక్కుతుందంటావా?" సందేహం.

"ప్రయత్నించు బ్రదర్. దైవం అనుకూలిస్తాడు అన్నట్లు అడ్రస్ తెల్సా?"

"తెలియకేం?"

నందినీదేవి మరి నిలువలేకపోయింది. ఎలా వచ్చిందో ఇంటికి పడకపైపడి భావురుమంది. 'భగవాన్ నాకేమిటీ శిక్ష! నేనేం పాపంచేశాను. మధుసూదనా నువన్న మాటలన్నీ నిజం. కానీ పేకన్నీ కరిగిపోతున్నాయి. సర్వనాశనమయ్యాను.

ఆరాత్రి ఎలా గడిచిందో తెలియదు. మర్నాడు నిద్రలేచేసరికి విపరీతమైన జ్వరం. వళ్ళంతా నొప్పులు కదలేకపోయింది. ఎలాగోలేచి, ముఖం కడుక్కుని కాఫీత్రాగి, ఆఫీసుకు శెలవుచీటీపంపింది ప్రక్కవారబ్బాయితో. సాయంత్రానికి జ్వరం అధికమైంది. లైట్ వెలిగించి. మంచందగ్గరకు పోబోయిందల్లా ఎదురుగా నిలువుటద్దంలో కన్పిస్తున్న తన ప్రతిబింబాన్ని చూచుకు గదుక్కుమంది. ముఖం నిండుగా ఎర్రగా ఏవో మచ్చలు అతి వికారంగా వుంది. భయంతో కెవ్వున అరవబోయి తమాయించుకుంది.

లైట్ వెల్తుర్లో జాగ్రత్తగా చూచుకుంటే శరీరమంతావున్నాయి. ఒకదాని వెనుక ఒకటి తనకేమిటీ పరీక్షలు. తానేం తప్పుచేసింది. తనకిక నిష్కృతిలేదా? అలసిన మెదడుతో ఆలోచనల బరువుతో నిలబడిన నందినీదేవి అస్వస్థ శరీరం కొన్ని క్షణాల్లో పట్టుదప్పి, స్పృహరహితంగా నేల వాలిపోయింది.

తిరిగి ఆమెకు స్పృహ వచ్చేసరికి పదిహేను రోజులు పట్టింది.

కళ్ళు తెరవగానే ఎదురుగా కన్పడ్డ మధుసూదనాన్ని చూచి, విసురుగా ముఖం త్రిప్పుకు కోపంగా అడిగింది! నందినీ దేవి అనుభవించే చిత్రహింసింకా పూర్తికాలేదని వచ్చారా?

మధుసూదన నిండుగా నవ్వుతూ అన్నాడు... లేదు, దేవీ! అచిత్రహింసలో పాలుపంచుకుందామని వచ్చాను.

"లేదు నన్నవమానించడానికివచ్చారు, వెళ్ళండి. దయచేసి తక్షణం నాముందునుంచి కదలండి. పోండి. అందరకూ ఈ నందినీదేవిపై ఈర్ష్యాభావమే:" బిగ్గరగా అరిచింది.

"నందినీ!" అనునయించబోయాడు. మధుసూదన.

"చూడండి" అప్పుడేవచ్చిన డాక్టర్ పలుకరింపుతో నందినీదేవి నోరు మూతబడి పోయింది. మధుసూదన గదిబయటకువెళ్ళి నిలబడ్డాడు.

"మీ వ్యక్తిగత విషయాల్లో జోక్యం కల్పించుకుంటున్నందుకు మరేమనుకోకండి. కన్నవారు, ఆప్తులు, అందరూ వదలుకున్నా కట్టుకున్న బంధంతో ఆయన ఇంతవరకూ మీ దగ్గరవుండి ఆదుకున్నారు, ఆత్మీయతతో. చివరిక్షణాల్లో ఆయన మీఎదుట పడనంటే నేనే వుండమన్నాను. మబ్బులు విచ్చుకున్నాయి. మరువకండి. మీరిద్దరూ మీ బంధాన్ని త్రెంచుకోజూచినా మీ మెడలోని పవిత్ర మాంగల్యం మీరిద్దరూ ఒకటేనని గుర్తు చేస్తోంది. గడిచిన మీ జీవితాన్ని ఒకసారి మననం చేసుకోండి మీకే తెలుస్తుంది.

"డాక్టర్!" భీతిగొన్నదానిలా అరిచింది.

"ఫర్వాలేదమ్మా! మధుసూదన ఇక్కడే వున్నారు" చిన్నగా నవ్వుకుంటూ వెళ్ళిపోయాడు.

పశ్చాత్తాప నయనాలతో తల ప్రక్కకు త్రిప్పిన నందినీదేవికి ద్వారం నిండుగా మధుసూదన ధీర గంభీర విగ్రహం ఇష్టదైవ సాక్షాత్కారంలా దర్శనమిచ్చింది.

మందు తీసుకురాబోయిన నర్సు వెంటనే ప్రక్కకు తప్పుకుంది.

★

Printed and Published on behalf of Naveenandhra Printing, Industrial and Agricultural Company (P) Ltd by M. Narabhushanam at Swatantra Art Printers, Vijayawada-4. Editor - M. Chandrasekhara Rao, Cover page printed at Jupiter Lithos, Vijayawada-7. Regd. No. H. 958